చట్టం సాహితీ లోకం 95814 19999

## జీవన జ్యోతి ..!

## సమానత్వ సప్తస్వరాలు..!!

పౌర్ణమి పరవశం ఒకవైపు ప్రకాశిస్తే...
అమావాస్య అంధకారం మరోవైపు అడుగులు ఆపుతుంది...

కానీ వెలుగు--నీడలు రెండూ ప్రకృతే...
మనిషి విలువ మాత్రం సమానమే!
ఎడారి ఎండమావి మోసగించే చూపు

అయితే...
ఓయాసిస్సు ఆశ నింపే జీవధార...
అదేలా ఈ సమాజం కూడా
ఒకవైపు ఆశలు, మరోవైపు అసమానతలు...
ఘోర అపజయం ఒకరిని కూలదోస్తే...
విజయం ఇంకొకరిని పైకి లేపుతుంది...

కానీ జ్ఞానం
లేకపోతే రెండూ బంధనాలే!
ఆకాశప్రయాణం కలల రెక్కలైతే...
అగాధ జారుడు
అవకాశాల లోటు గాయం...
ఈ గాయం వ్యక్తిగతం కాదు మిత్రమా
ఇది సమాజం వేసిన మౌన ముద్ర..!

దుఃఖ దహనం
ఒక హృదయాన్ని కాల్చితే...
ఆనంద తరంగం
మరొక హృదయాన్ని తడిపితే...
కానీ ఆనంద--దుఃఖాల
మధ్య గీతలు గీసేది
మనిషి కాదు... సమాజ నిర్మాణమే!

ఒంటరితనం నిశ్శబ్ద గీతమైతే...
జనసంద్రంలోనూ కొందరికి
కనిపించని గాయాలుంటాయి...
ఎందుకంటే ఒంటరితనం మనసులో కాదు
అవకాశాల అసమానతలో పుడుతుంది!

ఇప్పుడు ఒక గంభీర గొంతు వినిపిస్తుంది...
బిఆర్ అంబేద్కర్ ఆలోచనల వెలుగులో
మనిషి విలువ పుట్టుకలో కాదు...
హక్కుల్లోనే నిజమైన జీవితం దాగి ఉంది!

చదువు ఒకరి సొత్తు కాదు...అది
ప్రతి హృదయానికి చేరాల్సిన దీపం...
గౌరవం ఒక వర్గానికి కాదు...
అది ప్రతి మనిషి జన్మహక్కు!

గెలుపు--ఓటములు సహజమే అయినా...
అవకాశాల అసమానతే అసలైన ఓటమి...
జననం--మరణం మధ్య
ప్రయాణం ఒక్కటే అయినప్పుడు...
జీవితం కూడా సమానంగా ఉండాలి!

ఇవన్నీ కలిపితే
జీవితం మాత్రమే కాదు
అది ఒక సమానత్వ కావ్యం...
అది ఒక న్యాయ దీపం...
అది ఒక మానవత్వ మంత్రం...

"వెలుగు పంచని జ్ఞానం వ్యర్థం...
"సమానత్వం లేని జీవితం అసంపూర్ణం!"

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
గోవా కదలి కవి రత్న
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999



## స్నేహంతో విశ్వ శాంతి

(జూన్ 8జాతీయ ఉత్తమ స్నేహితుల దినోత్సవం సందర్భంగా)
స్నేహం వరం
స్నేహం మధురం
స్నేహం మరువద్దు
స్నేహం ధైర్యం
జీవన యానంలో
స్నేహం ఒక శ్వాస
కల్లా కపటం ఎరుగనిది
కష్ట సుఖాల్లో అండగా
హృదయంలో నిండుగా
ఆనందం మెండుగా
అహ్లాదం పండగ
స్నేహం ప్రకృతి వంటిది
రక్షిస్తే మనను రక్షిస్తుంది
కుల మతాలు ఎరుగనిది
పేద ధనిక విచక్షణ తెలియనిది
స్నేహం తో సంతోషం
స్నేహం సృష్టిలో తీయనిది
స్నేహ దీపాన్ని వెలిగిద్దాం
ప్రగతి పురోగతి సాధిద్దాం
శాంతి సహనం
సామరస్యం
సంఘీభావంతో
స్నేహ పూర్వక
సమాజాన్ని నిర్మిద్దాం
విద్వేషాలు విచ్ఛిన్నకర శక్తుల
ఆట కట్టిస్తాం
స్నేహం పునాదుల మీద
విశ్వ శాంతిని సాధిద్దాం
భారత జాతి ఖ్యాతిని
చాటుదాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ వికాస వేదిక
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్ 9440245771

## కాలముతో పరుగు పందెం



కాలముతో పడెను గాదే మనిషి ఇప్పుడు పోటీ,
కాలుని పిలుపు కొరకు ఆయెను పోటీలో మేటీ,

అన్ని కార్యక్రమాలలో మనిషికి మొదలాయె అవసరము,
అందుకే పాడాయెను గాదే అతని ఆరోగ్యము,

పెరిగెను మనిషికి విత్తమార్జన మీద ఆసక్తి,
పెక్కు పనుల వలన నశించెను అతని శక్తి,

కార్యాలయపు పనులకై అతడు కేటాయించెను పూర్తిగ సమయము,
గమ్యము లేని అతను మరచెను గాదే తన సంసారము,

మానవ జీవితము ఇప్పుడు పోటీల ఆలవాలము,
మహిలో ఆయెను దూకుడు స్థితికి మూలము,

సాంకేతిక ప్రగతి తెచ్చెను వ్యవస్థలో కాంపిటేషను,
చక్కగ పనిలో నిమగ్నమై మరచెను తన ఎమోషను,

పోటీ తత్వము తెచ్చెను మనుజులలో అధికమైన అసూయ,
పోరాట తత్వమును పెంచిన ఉద్యోగుల పోటీ ప్రక్రియ,

పుట్టిన ప్రతీ ఒక్కరికి ఉండునుగా పోటీతత్వము,
పుడమివాసులకు సమయమును అధిగమించుటే అసలైన మనస్తత్వము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

చట్టం సాహితీ లోకం 95814 19999

## మధురమైన తెలుగు!



యేబదియారక్షరాల ఏలుబడి భాష
అజంతమై వెలుగులీను అందమైన భాష
గుండ్రటి ముత్యాల వోలె మెరియునట్టి భాష
మధురాక్షరాలు పొసగు మన మాతృభాష!

నోట పలుకు నటుల రాయ గలుగునట్టి భాష
రాసినదానిని రాసినట్టు చదువగలుగు భాష!
రాయలు మెచ్చిన రాయంచ లాంటి భాష
సంపూర్ణభావాలు నిచ్చు నా తెలుగు భాష!

అన్నమయ్య పదాలలో ఆవహించిన భాష
త్యాగయ్య కృతులందు తొంగిచూసిన భాష
రామదాసు రాగాలలో రంజిల్లినట్టి భాష
సుస్వరాల ఝరులు కురియు సొగసైన భాష!

కవిత్రయము చెక్కినట్టి కమ్మనైన భాష!
శ్రీనాథ, శ్రీశ్రీ కలముల చిందులిడిన భాష
వేటూరి, సినారెల దారి పరుగులిడిన భాష!
సుమతి, వేమన శతకాల సుమధుర భాష!

పరభాషా పదాలను పొదవుకొనెడి భాష
పలుకులలో అమృతాన్ని కురిపించెడి భాష
పరరాజ్యపు ప్రభువులంత పొగిడినట్టి భాష
కమ్మని సాహితీ సంగీతాలకు నెలవైన భాష!

అమ్మ భాష, అవని యంత తిరుగాడిన భాష
పద్యాలకు, అవధానాలకు ఆయువైన భాష!
పలికే పెదవులకు పరమ తీపి నిచ్చు భాష
వరదాయిని వాణి దయతో వెలుగొందే భాష!

రచన
ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు,
ఊరు : తుని ( జిల్లా : కాకినాడ )
కలం పేరు : వరశ్రీ

చట్టం సాహితీ లోకం 95814 19999

## ఆత్మహత్యలకు అంతమెప్పుడు?



చదువుకుంటే జీవితంలో సుఖపడవచ్చని
స్త్రీ తన కాళ్ళమీద నిలబడాలంటే
చదువు ఎంతో అవసరమని
ఆనాడే సావిత్రి భాయ్ పూలే, దుర్గాబాయ్ దేశముఖ్
జాతిపిత మహాత్మా గాంధీ చెప్పినది
స్వాతంత్ర్య వజ్రోత్సవ సమయంలో కూడా
పూర్తిగా నెరవేరిందా?

వరుసగా బాసర ట్రిపుల్ ఐటి లో విద్యార్థినుల
ఆత్మహత్యలు చూస్తుంటే
ప్రణాళిక బద్ధమైన చదువు
భారమై మానసిక ఒత్తిడికి
కారణమా?

ఏమిటీ పరిస్థితి వరుసగా వారం రోజులలోనే విద్యార్థినులు
కన్నవారి కడుపుకోతకు కారణమై
బలవన్మరణానికి పాలు పడటం
విద్యావిధాన లోపమా ,పరిస్థితుల ప్రభావమా ?

ఒక్కసారి విజ్ఞులు, ప్రాజ్ఞులు ఆలోచించండి
ఆత్మహత్య ఏ సమస్యకి పరిష్కారం కాదని
యువత తెలుసుకోండి
మీరే రేపటి ఆదర్శపౌరులని
సమాజాభివృద్ధికి సోపానాలని తెలుసుకుని
బంగరు భవిష్యత్ కి పునాదులు వేసి
పరమాత్ముడిచ్చిన వరం మానవ జీవితం
అని మరువకండి.....!!

( బాసర ట్రిపుల్ ఐటి లో వరస విద్యార్థినుల ఆత్మహత్య విని ఆర్ద్రతతో వ్రాసినది).

ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
విశాఖపట్నం.
9963265762.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మనస్సున్న మనిషి పురుషోత్తమ్ సార్



మాటల్లో చూపుల్లో
కరుకుదనం
చేష్టల్లో మంచిదనం
ఏ పని చేపట్టినా
పూర్తైయ్యే వరకు నిద్రపోని సైనికుడు
కార్యసాధకుడు
తాను ఎవరినైనా నమ్మితే ప్రాణం ఇచ్చేటంత
ఇష్టపడే స్నేహితుడు
తరగతి గదిలో ప్రవేశించగానే అక్షరాలు
ఆనందపడతాయి
నల్లని బోర్డు పై తెల్లని అక్షరాలతో విద్యార్థుల మెదడుకు పదనుపెట్టిస్తూ సూత్రాలను
సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించే గణితోపాధ్యాయుడు
కంప్యూటర్ విద్యను ఔపోసన పట్టి డిజిటల్ రూపంలో
గణితం ను సులభశైలిలో బోధించే ఉత్తమ ఉపాధ్యాయుడు
ఆయనతో పరిచయం పదికాలాల పాటు పదిలం
ఎవరితో నైనా పని చేయించుకోగల్ల సత్తా
కలిగిన గుడ్ అడ్మినిస్ట్రేటర్
పూర్వ విద్యార్థులు కనబడగానే పలకరింపు లోనే పులకరింత
అందరి బాగు కోరుకునే ఆత్మీయుడు
చిన్న సమస్యవచ్చిన
తల్లడిల్లిపోయే సున్నిత మనస్కుడు
పురుషోత్తమ సార్ సార్థక నామధేయుడు
పురుషోత్తమ సార్ పేరుకు తగినట్లే
పురుషోత్తముడే.....

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
అధ్యక్షులు,
హైదరాబాద్ ఓల్డ్ సిటీ రైటర్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (హౌకా),
ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
బహదూర్ పుర మండలం,
హైదరాబాద్.

చట్టం సాహితీ లోకం 95814 19999

## " పులిస్తెర్ల కుండీలలో ఆహారం కోసం అనాథలు "

## వించడానికి తిను.. తినటానికి జీవించకు



-ఆహార భద్రత అంటే దేశంలో ప్రజలందరికీ,అన్ని వేళల్లో,ఆరోగ్యకర జీవితాన్ని గడపడానికి సురక్షక వ్యూహం,
-పోషక పదార్థాలు భౌతికంగా,ఆర్థికంగా,తగు పరిమాణం,ధర, నాణ్యత,కూడలి రుచి,అభిరుచి మేరకు లభ్యం,
-ఇది కనీస అవసరం,జీవించే హక్కుకు ఊతం,ప్రాణం, మనుగడ,ఉనికికి ముడి పదార్థం,
-ఐక్య రాజ్య సమితి,ఆహార వ్యవసాయ సంస్థ ప్రకారం ఉత్పత్తి, నిల్వలు దాన్యాగారంలో, అత్యంత వేగంగా అవసరానికి తెప్పించుకొనే సదుపాయం,
-వాణిజ్య,ఆహార పంటలు ప్రతి ప్రాంతానికి అందుబాటు,
-కుల, మత, వర్ణ ,వత్తిడి వర్గాల,ప్రాంతాల వారిగా సంబంధం లేకుండా పంటలు పంపిణీ,
-కుటుంబానికి తగిన కొనుగోలుశక్తి,బేరమాడే శక్తి,కలిగి ఉండాలి, సముచిత,సరసమైన ధరకు ఆకలి నిర్మూలన ఆరోగ్య సమాజం, సురక్షిత పోషకాలు,రోగనిరోధక శక్తి తగ్గేలా ఉండాలి,
-ఆరోగ్యంతో కూడిన ప్రజలు ఉత్పాదకత, ఆర్థిక వృద్ధికి దోహదపడాలి,
-ఆహారం అందించడానికి, చట్టాలు,పథకాలు సముచిత ధరకు,నెల వారి పంపిణీ జరగాలి,
విద్యా సంస్థల్లో -అవినీతికి తావులేని, మధ్యాహ్న భోజన పంపిణీ ఉచితంగా అందించాలి,
-ఆహారం కల్తీ లేని మనిషి ఎదుగుదలకు తోడుపడాలి,
-1996,లో ఆహార భద్రతాచట్టం ప్రకారం సరస ధర,తగు పరిమాణం,లింగ,హోదా,జాతి,మతం కు అతీతంగా ఆహారం అందుబాటులో ఉండాలి,
-ఆకలికేకలు పొలిమేర దాటనివ్వరాదు,
-అభద్రత,అనిశ్చితి, కొరత,అస్థిరత, కరువు,వరద,తూఫాన్, సునామీ,సృష్టించిన -ప్రకృతి వైపరీత్యాలలో కూడా ఉత్పత్తి, వినియోగం మధ్య సమతుల్యం ఉండాలి,
-లభ్యత, ప్రాప్యత,వినియోగం, చట్టపర అవగాహన, కోణాలు అవసరం,
-ఆహారాన్ని రాజకీయ, ఆర్థిక వత్తిడికి సాధనంగా వినియోగించరాదు,
-2024 లో ప్రపంచ జనాభాలో 28 శాతం ఆహార అభద్రతను అనుభవించారు,
-అధిక ధరలు,వాతావరణ మార్పు, నీటికొరత,భూమి క్షీణత,క్రమక్షయం, యుద్దాలు,వైపరీత్యాలు రైతులకు గిట్టుబాటు ధరలేమి,
-కరువు, రవాణా అంతరాయం,ఇంధన కొరత వలన ఆహార సరఫరాలో వెనుకంజ,లోపాలు వ్యవస్థకు శాపాలు,
-గృహ బడ్జెట్ లో ఒక వ్యక్తి జీర్ణం చేసుకోగల క్యాలరీలను ఇవ్వకపోవడం ఆహారభద్రత లేమికి కొలమానం,ప్రాతిపదిక,
-FIES ( FOOD INSECURITY EXPE-RIENCE SCALE) ప్రకారం దేశాలకు పోల్చదగిన,అంచనాలు రూపకల్పన, సుస్థిర అభివృద్ధి,పర్యవేక్షణ,సూచికలతో సంకలనం చేసింది,
-FAO,WFP,UNICEF వారు అంతర్జాతీయ, వ్యవసాయ అభివృద్ధి నిధి,ఐక్య రాజ్య సమితి బాలల నిధి,వారు ప్రపంచంలో అభద్రతా స్థితి,పోషకాహార లోపాన్ని కొలవడం, ద్వారా భద్రతకు మార్గ దర్శకాలు చేస్తున్నారు,
-గృహ ఆహార భద్రత, వైవిధ్య కొలమానం కోసం కృషి ఉపేక్షితం, COPING STRATEGY INDEX,
-జీవించడానికి తిందాం, తినడానికి జీవించను నేను,
గన్నమో రామచంద్రా??అని ఒకరు,అజీర్ణమో వైద్య చంద్రా !! అని ఒకరు సమాజంలో నిడివిని పెంచవద్దు,ఆహారాన్ని వృధా చేయ వద్దు,
-చూడండి,మన సోదర భారతీయులు దీనస్థితి రూపాలు,గుప్పెడు అన్నం కోసం,జానెడు పొట్ట ఎదురు చూస్తున్నది,ఇది శాపం..పాపాన్ని,లోపాన్నితగ్గిద్దాం,
-పుణ్యం,ధర్మం మూలాలు,జీవనవేదం పాటిద్దాం,
అందరూ బాగుండాలి,అందులో మనం ఉండాలి..

-చందు ఆంజనేయులు,విశ్రాంత ప్రాచార్యులు,సామాజిక విశ్లేషకులు,



చట్టం సాహితీ లోకం 95814 19999

## తప్పులు ఎంచుట సులభమే..!



ప్రతి పనిలో
జరుగు కార్యంలో
మాటల సంగ్రామంలో
తప్పులు ఎంచకు
తిప్పలు పెట్టకు.
అనూహ్య పరిణామాలకు
అవస్థల పరిస్థితులకు
అనుకోని సంఘటనలకు
కారణం కాకు
కష్టాలు తెచ్చుకోకు.
ఎవరి తప్పులు వారికి తెలియవు
వెంటనే వాస్తవాలు అందవు
ఆతృతగా
అన్యాయంగా
అసూయగా
మూర్ఖంగా ప్రవర్తించకు
పన్నాగం అల్లకు
చేడు కూతలు
జీవితం తుంచుతాయి
అనవసర కష్టాలు తెస్తాయి
జాగ్రత్త
జర జాగ్రత్త.!

యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం



